క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం



నగదు అందజేస్తున్న బొబ్బా భాగ్యరెడ్డి

హుజూర్‌నగర్ : చింతలపాలెంలో అసంపూర్తిగా ఉన్న రామాలయ నిర్మాణానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి రూ 1,00,166లను సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆలయ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కె.లింగరాజు, దళిత, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కిషోర్, ఎం.రంగారెడ్డి, నాయకులు మస్తాన్ రెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, పాపిరెడ్డి, శంబిరెడ్డి, రామారావు, ఆనంద్, ఆలయ కమిటీ సభ్యులుపాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ



పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న దాతలు, గ్రామపెద్దలు

చిలుకూరు : మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన షేక్ రహమాన్ సాబ్ భార్య బూభమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు షేక్ యూసఫ్ సోమవారం పేద ముస్లిం మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మీసాల గంగా లింగయ్య, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగుర్తి వెంకటరమణ, గ్రామపెద్దలు షేక్ పాషామియా, కోటేశ్వర రావు, శ్రీనివాస్‌రావు, వెంకటరమణ, శ్రీనివాస్‌రావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల సేవలు వెలకట్టలేనివి



నేరేడుచర్లలో రైతులను సన్మానిస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : దేశానికి అన్నం పెట్టే రైతన్న సేవలు వెలకట్టలేనివని వాసవీ, వనితా క్లబ్ సభ్యులు కొనియాడారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలంలో పలువురు రైతులను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతుల కష్టాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణ, జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ రాచకొండ విజయలక్ష్మి, వాసవీ, వనితా క్లబ్ అధ్యక్షులు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, భాగ్యలక్ష్మి, అశోక్, శ్రీనివాసరావు, వాసంతి, రమేష్, నటరాజ్, గోపాలకృష్ణ, అంజయ్య పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



ఆలయ కమిటీ సభ్యులతో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజియాదవ్

నడిగూడెం : మండలంలోని జక్కెపల్లి శ్రీ బాల కోటేశ్వరస్వామి ఆలయంలో ఏకవార రుద్రాభిషేకంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లెబోయిన అంజియాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ అర్వపల్లి నాగేశ్వరరావు, ఆలయ ధర్మకర్త ఏలేటి వెంకటేశ్వరరెడ్డి, సభ్యులు పోలగాని సైదులు, బజ్జూరి అచ్చిరెడ్డి, వెంకటరాములు, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాంబాబు, ప్రదీప్ భక్తులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి

కోదాడరూరల్ : మండల పరిధిలోని గణపవరంలో గల వరవర సిద్ధి రంగనాయక గ్రంథాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని చైర్మన్ వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం స్థానిక గ్రంథాలయానికి రిటైర్డ్ డీజీపీ లీగల్ అడ్వైజర్ పొట్టా శేషయ్య రూ.10వేల విలువ గల పుస్తకాలను అందజేశారు. సర్పంచ్ పొట్టా శ్రీవిజయకిరణ్, ఆలయ కమిటీ చైర్మన్ కామిశెట్టి నర్సింహారావు, చంద్రమౌళి, ఇర్ల సీతారాంరెడ్డి, పాపిశెట్టి సత్యం, నారపరెడ్డి, గోపిరెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

మోతె : వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని మోతె ఎస్ఐ నాగభూషణం కోరారు. సోమవారం మోతె పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రతా వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. వలంటీర్స్ ద్వారా రోడ్డు భద్రతా నిబంధనలను ప్రచారం చేస్తామన్నారు. ప్రతిఒక్కరూ బైక్‌పై ప్రయాణించేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఎస్‌హెచ్ 365 బీటీ సిబ్బంది నాగభూషణం, తేజ, స్టెనోగ్రాఫర్ సురేష్‌కుమార్, బొర్రాజు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ఏడాదైనా స్లాబ్ దశలోనే..

- అసంపూర్తిగా ఆరోగ్య ఉప కేంద్రాలు
- జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లు
- త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్న ప్రజలు



గణపవరంలో స్లాబ్ దశలో ఉన్న ఆరోగ్య ఉపకేంద్ర భవనం

కోదాడరూరల్ : గ్రామీణప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పదివేల జనాభాకు ఓ ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కానీ వైద్య సిబ్బంది గ్రామాల్లో విధులు నిర్వహించేందుకు ఆమేరకు భవనాలు లేవు. ఉన్న చోట పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. దీంతో పదివేల జనాభాకు తగ్గట్లుగా మూడునాలుగు గ్రామాలకు కూడలిలో ఉన్న మేజర్ గ్రామంలో ఒక భవనాన్ని ప్రభుత్వం నిర్మిస్తోంది. కానీ కోదాడ మండలంలో దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించని చందంగా ఉంది పలు ఉపకేంద్రాల భవన నిర్మాణాల పరిస్థితి. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ ఫండ్ నుంచి ఒక్కో భవనానికి రూ.15లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో మండలంలోని గణపవరం, దొరకుంట, నల్లబండగూడెంలో నూతన భవనాలు నిర్మించేందుకు గత ఏడాది జనవరి 6న ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. అయితే ఆ పనులను కాంట్రాక్టర్లు సకాలంలో పూర్తిచేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

మూడుచోట్ల ఇలా..

ఆరోగ్య ఉప కేంద్రాల పనులు ప్రారంభించిన ఆరు నెలల్లో పూర్తి చేసి అందుబాటులోకి తేవాల్సి ఉన్నా కాంట్రాక్టర్ల పలు కారణాలు చెబుతూ పనుల్లో జాప్యం చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. నల్లబండగూడెంలో మొదట్లో పనులు చకచక సాగి ఆరు నెలల్లో స్లాబ్ వేశారు. నాటి నుంచి పనుల్లో ఎలాంటి పురోగతి లేదు. ఇక గణపవరం, దొరకుంటలో మాత్రం నాలుగు నెలల కిందటే పనులు ప్రారంభించి ఇటీవలే స్లాబ్‌లు వేశారు. మిగిలిన పనులను నేటివరకు ప్రారంభించలేదు. ఇప్పటికైనా అధికారులు పనులను వెంటనే ప్రారంభించి నూతన భవనాలను ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పనులు త్వరితగతిన పూర్తిచేయాలి



దొరకుంటలో నిర్మిస్తున్న ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి. భవనం లేకపోవడంతో అటు వైద్య సిబ్బంది, ఇటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

– బూరేల కరుణాకర్, దొరకుంట

మరో నాలుగు నెలల్లో పూర్తి



గణపవరంలో ఆరోగ్య ఉపకేంద్రం పనులను కాంట్రాక్టర్ ఆలస్యంగా ప్రారంభించారు. ప్రస్తుతం స్లాబ్ వేశారు. మరో నాలుగు నెలల్లో పనులు పూర్తిచేస్తామన్నారు.

– పొట్టా శ్రీవిజయకిరణ్, సర్పంచ్, గణపవరం

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

మునగాల : మండలంలోని నర్సింహులగూడెంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992–97విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనానికి పూర్వ విద్యార్థులు కుటుంబసమేతంగా హాజరై చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాఖమూడి కృష్ణయ్య, శివాజీ, లక్ష్మారెడ్డి, అంజయ్య, అజారుద్దీన్, పూర్వ విద్యార్థులు ఆర్.వెంకన్న, జిల్లేపల్లి మంగయ్య, కత్తి వీరయ్య, రుషి నరసింహారావు, ఇరుగు రమేష్, బుసి వెంకటేశ్వర్లు, బుసి నాగేశ్వరరావు, ధనలక్ష్మి, కవిత పాల్గొన్నారు.

పరమేశ్వరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, తదితరులు

కోదాడరూరల్ : జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అశోక్‌నగర్‌లో గల వికలాంగుల కేంద్రంలో పరమేశ్వరి జయంతి సందర్భంగా నిర్వహించిన చిన్నారులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జయవరపు నరేందర్, శ్రీనివాసరెడ్డి, రంగారావు ఉన్నారు.

నేడు చిలుకూరులో దొడ్డా నర్సయ్య వర్ధంతి

మఠంపల్లి : చిలుకూరులో ఈనెల 17న జరిగే తెలంగాణ సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే, దివంగత సీపీఐ సీనియర్ నేత దొడ్డా నర్సయ్య వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య కోరారు. ఈమేరకు మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ సభకు సీపీ ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రా ష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నందున సీపీఐ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొనాలన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు దాశరథి రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ లాల్యానాయక్ ఉన్నారు.

శ్రీవెంకటేశ్వర స్కూల్ యాజమాన్యం దాతృత్వం

- ముగ్గురు అనాథ పిల్లలకు ఉచిత విద్య అందిస్తామని హామీ



రాయుడు కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న పాఠశాల యాజమాన్యం

మోతె : మండలంలో రాంపురంతండాకు చెందిన ఓర్సు రాయుడు, దేవి దంపతులు కూలీ పని నిమిత్తం బైక్‌పై వెళ్తుండగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. ఈ విషయం తెలుసుకుని చలించిన శ్రీ వెంకటేశ్వర విద్యాలయ యాజమాన్యం ఆదివారం రాంపురంతండాకు వెళ్లి రాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎండీ జానివియా మాట్లాడుతూ.. రాయుడు ముగ్గురు పిల్లలకు శ్రీవెంకటేశ్వర విద్యాలయంలో ఉచితంగా విద్య, పుస్తకాలు, యూనిఫాంతో పాటు వారి ఆలనాపాలనా సహితం పాఠశాల యాజమాన్యమే చూసుకుంటుందని హామీ ఇచ్చారు. రాయుడు తల్లి వెంకటమ్మకు ప్రతి నెల రూ.1000 ఆర్థికసాయం అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా రాంపురంతండా గ్రామ పెద్దలు, సర్పంచ్, ఎంపీటీసీ, యూత్ సభ్యులు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర అకాడమీ డీన్ మహ్మద్ అజారుద్దీన్, డైరెక్టర్ సయ్యద్ మియా, సర్పంచ్ నాగూనాయక్, ఎంపీటీసీ మహేందర్, సాజ్యా, రాంబాబు, పాఠశాల సిబ్బంది ఎస్‌కే జలాల్, టి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో 'సంక్రాంతి' సంబరాలు



చిలుకూరులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఏఎస్పీ రవికుమార్



మునగాల : నేలమర్రిలో ముగ్గుల పోటీలను పరిశీలిసున్న సీపీఎం, డీవైఎఫ్ఐ నాయకులు



హుజూర్‌నగర్ : బహుమతులు ప్రదానం చేస్తున్న దాతలు

హుజూర్‌నగర్ : సంక్రాంతి పండుగను ఆది, సోమవారాల్లో పట్టణ ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు తెల్లవారుజామున వాకిళ్లలో తీరొక్క రంగులతో ముగ్గులు వేశారు. కనుమ సందర్భంగా పశుసంపదను అందంగా అలంకరించారు. గంగిరెద్దుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

చింతలపాలెంలో....

మండల ప్రజలు సంక్రాంతి, కనుమ పండుగను ఘనంగా జరుపుకున్నారు. రంగవల్లులతో వాకిళ్లను అలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు.

మోతె : మండలంలో సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు తమ ఇంటి వాకిళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టారు. పిండి వంటలు చేసుకొని కుటుంబ సభ్యులతో సంబరాలు జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో గంగిరెద్దుల ఆటలు ఆడించారు.

గరిడేపల్లి : మండలంలో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. పండుగ సందర్భంగా మండలంలోని కీతవారిగూడెంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ పాలకేంద్రం ఏజెంట్ నర్సింగ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం రూ.10 వేల విలువ గల 70 బిందెలను సర్పంచ్ కీత జ్యోతి రామారావు, ఎంపీటీసీ మునిషా బేగం మహిళలకు పంపిణీ చేశారు.

చిలుకూరు : చిలుకూరు మండలంలో సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చిలుకూరులో సంక్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు సైబరాబాద్ ఏఎస్పీ రవికుమార్, మాజీ సర్పంచ్ కొడారు లక్ష్మీనారాయణ, నిర్వాహకుడు బోయిళ్ల రాజులు బహుమతులు అందజేశారు. గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నేలమర్రిలో ముగ్గుల పోటీలు

మునగాల : మండలంలోని నేలమర్రిలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆదివారం సీపీఎం, డీవైఎఫ్ఐ గ్రామ శాఖల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొయిల్ల నవీన్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీరాములు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ గ్రామ అధ్యక్షుడు బచ్చలకూర సురేందర్ నాయకులు బట్టుపల్లి ఉపేందర్, రవీందర్, స్వరాజ్యం, గోపయ్య, సుందరయ్య, గోవర్ధన్, మంగమ్మ, నాగమణి, రాంబాబు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


నడిగూడెం : మండలంలోని బృందావనపురంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, మండల అధ్యక్షుడు జమ్మి యల్లయ్య, నోసిన అంజి, కాసాని రాంబాబు, బొట్టు బాలకృష్ణ, కొరట్ల బ్రహ్మయ్య, కొండూరు వేలాద్రి, శంకర్, శ్రీను, శ్రీకాంత్, మురళి, పాల్గొన్నారు.




నడిగూడెం : బృందావనపురంలో..

విజేతలకు బహుమతుల ప్రదానం

హుజూర్‌నగర్ : సంక్రాంతి సంబరాల్లో భాగంగా పట్టణంలోని గోవిందాపురం ఆంజనేయ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సోమవారం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. దాతలు సౌజన్య ధనుంజయ, రాయల వెంకటేశ్వర్లు, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, వరమ్మ నరసయ్య, కొలపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



గరిడేపల్లి: కీతవారిగూడెంలో బిందెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ



గరిడేపల్లిలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వృద్ధాశ్రమంలో అన్నదానం

నడిగూడెం : చివ్వెంల మండలం దురాజ్‌పల్లి గ్రామంలోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సోమవారం నడిగూడెంకు చెందిన ఏనుగుల వినయ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మురళీకృష్ణ, మోసిన్, గౌతమ్, శరత్, నవీన్, రాము, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

నడిగూడెం : నడిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ యం.యర్రయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గరిడేపల్లి : మండలంలో పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జి.కృష్ణనాయక్ పంపిణీ చేశారు. నాయకులు కె.వెంకట్‌రెడ్డి, పి.శ్రీనివాస్ గౌడ్, వి.ప్రార్థసారథి, టి.సీతారాం రెడ్డి, కె.రామారావు పాల్గొన్నారు.

కేంద్రంలో బీఆర్ఎస్ కీలకం కాబోతుంది

- మంత్రి జగదీశ్‌రెడ్డి



కోదాడ : విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

హుజూర్‌నగర్ : రాబోయే రోజుల్లో కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కీలకంగా మారబోతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశ రాజకీయాలలో పీఎం నరేంద్ర మోదీని ఎదుర్కొనే సత్తా బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పలువురు ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఆగం అయిందని, ఆ పార్టీ కళేబరాలు మాత్రమే మిగిలాయని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఎమ్మెల్సీ టి.రవీందర్ రావు, జెడ్పీటీసీ కే.సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు జె.నాగేశ్వరరావు, శ్రీలత, ఎంపీపీ కె.పార్వతి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

కోదాడ : ఖమ్మంలో ఈనెల 18న జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి కోరారు. ఆదివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌కు దేశ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇస్తే తెలంగాణలో మాదిరిగా అన్నదాతలకు ఉచిత విద్యుత్, రైతుబంధు అందిస్తామని అన్నారు. ఖమ్మంలో జరిగే మొదటి బీఆర్ఎస్ సభకు లక్షలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, జిల్లా ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీంద్రరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పెరుగుతున్న ఆదరణ

- ఎమ్మెల్యే సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : తెలంగాణలో బీఆర్ఎస్‌కు రోజురోజుకూ ఆదరణ పెరుగుతుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మఠంపల్లి మండలం బక్కమంతులగూడెంకు చెందిన పలువురు సోమవారం హుజూర్‌నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో సీహెచ్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఎస్.అంజి, జి.గోపి, కె.రామకృష్ణ, చారి, కె.వీరబాబు, మదార్, వీరబాబు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య వి.సైదులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతకు ఖమ్మం సభ సూచిక

పాలకవీడు : జాతీయ సమైఖ్యతకు ఖమ్మం సభ సూచికగా నిలుస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 18న ఖమ్మంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు మలిమంటి దుర్గారావు, హుజూర్‌నగర మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభ సన్నాహక సమావేశం



మేళ్లచెరువులో వైకుంఠధామాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్

మేళ్లచెరువు : ఖమ్మంలో ఈ నెల 18న జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిశీలకుడు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. నిరంకుశ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశప్రజల అభివృద్ధి, సంక్షేమం నినాదంతో ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండలకేంద్రంలో దాతల సహకారంతో నిర్మించిన వైకుంఠధామాన్ని వారు పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన ఐదుగురికి రూ. 2.42 లక్షల విలువ గల చెక్కులను వారికి అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఇమ్రాన్, సూరిశెట్టి భసవయ్య, బాల వెంకటరెడ్డి, జనిగ సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభకు భారీగా తరలిరావాలి

మఠంపల్లి : ఖమ్మంలో ఈనెల 18న జరిగే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, నవీన్‌నాయక్, కుతుబ్, జాలకిరణ్‌యాదవ్, బీవీ రామారావు, రామచంద్రయ్య, సుధాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, సైదయ్య, రమేష్, సైదులు, గోవిందరావు ఉన్నారు.

సభను విజయవంతం చేద్దాం

కోదాడరూరల్ : ఖమ్మంలో ఈ నెల 18న నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దామని తొగర్రాయి సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అమరబోయిన శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్డీఓ వెంకారెడ్డి



కంటి పరీక్షల యంత్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలో ఈ నెల 18వ తేదీ నుంచి జూన్ 19 వరకు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ ఆర్డీఓ కె.వెంకారెడ్డి కోరారు. సోమవారం లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కంటి వెలుగు మాక్ డ్రిల్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. వైద్య, ఆరోగ్య శాఖ, మున్సిపల్ సిబ్బంది, గ్రామాల సర్పంచ్‌ల సహకారంతో కంటి వెలుగు కార్యక్రమంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. మండల వ్యాప్తంగా మూడు కంటి వెలుగు క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటిరోజు అమరవరం గ్రామ పంచాయతీ పరిధితో పాటు హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో పద్మశాలి ఫంక్షన్ హాల్, 15వ వార్డులోని ముత్యాలమ్మ గుడి వద్ద క్యాంపు నిర్వాహణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. మండల వైద్యాధికారిణి పడిశల పుష్పలత, ఆరోగ్య విస్తరణ అధికారి ప్రభాకర్, సూపరిడెంటెంట్ అప్పారావు, శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాకి లక్ష్మారెడ్డి ఆశయాలు సాధించాలి



కాకి లక్ష్మారెడ్డి స్మారక నగదును అందజేస్తున్న కుటుంబసభ్యులు

హుజూర్‌నగర్‌రూరల్ : అమరజీవి కాకి లక్ష్మారెడ్డి ఆశయాలు సాధించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు మేకల నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాసరావు అన్నారు. కాకి లక్ష్మారెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల పరిధిలోని అమర్‌నగర్‌లో ఆయన స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం పేదవాళ్లకు లక్ష్మారెడ్డి తన జీవితాంతం అండగా నిలిచారన్నారు. అనంతరం కాకి లక్ష్మారెడ్డి స్మారక నగదు రూ.50 వేలను ములుగు జిల్లా భూపాలపల్లి జిల్లాలో ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మంతెన రాజు భార్య నవతకు ఆయన కుటుంబసభ్యుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకి భాస్కర్‌రెడ్డి, అజయ్‌కుమార్‌రెడ్డి, ఫరాబ్‌కుమార్‌రెడ్డి, పవీణ్, క్రాంతికుమార్ చంద్రం, రాకేష్, రాజేష్, దుర్గాప్రసాద్ నర్సిరెడ్డి, సుగుణ, కళావతి, సుస్మిత, నవత, విజయ్, కేఎస్ఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను వేగవంతంగా పూర్తిచేయాలి

మునగాల : మునగాల మండల కేంద్రం నుంచి గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామం వరకు 18కిమీ మేర చేపట్టిన రోడ్డు మరమ్మతు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం సీపీఎం బృందంతో కలిసి ఆయన రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దశాబ్దాల పోరాట ఫలితంగా రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. రోడ్డు పనులలో అధికారులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆయన కోరారు. అదేవిధంగా ఇదే రహదారిపై ఉన్న గణపవరం వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, డీకే జిల్లా అధ్యక్షుడు కొండమీది గోవిందరావు, జిల్లా కమిటీ సభ్యులు మిట్టగణుపుల ముత్యాలు, నందిగామ సైదులు, రేఖ లింగయ్య, ఉపసర్పంచ్ ఆర్. బ్రహ్మం, మాజీ సర్పంచ్ ఆర్.వెంకన్న, శంభయ్య, హుస్సేన్, చినసైదులు తదితరులు పాల్గొన్నారు.